ఎమ్మెల్సీ సారయ్యకు ఆల్బమ్ అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఎమ్మెల్సీ సారయ్యను కలిసిన ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు

కరీమాబాద్/ గిర్మాజీపేట, అక్టోబర్ 7: ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఆహ్వానిస్తూ సోమవారం ఉర్సు రంగలీల మైదానం దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను కలిసి ఆల్బమ్‌ను అందజేశారు. ఉత్సవాలకు సహకరించాలని, ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్టు చైర్మన్ వంగరి కోటి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'కందికొండ యాదగిరి' సేవలు మరువలేనివి

నర్సంపేట రూరల్: కందికొండ యాదగిరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నర్సంపేట రూరల్, అక్టోబర్ 7: సినీగేయ రచయిత కందికొండ యాదగిరి సినీ ప్రపంచానికి ఎనలేని సేవలు అందించారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాగుర్లపల్లి ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన యాదగిరి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. తొలుత గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కందికొండ జ్ఞాపకార్థం స్వగ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కందికొండ రజిత-రాజహంస, నర్సంపేట పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, బానోత్ లక్ష్మణ్‌నాయక్, యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కళాకారుడికి ఎమ్మెల్యే సన్మానం

నర్సంపేట: నర్సంపేటలోని విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుదురుపాక జగదీశ్ 28 ఫీట్లతో కర్రపెన్ను తయారు చేయడంతో గిన్నీస్‌బుక్ రికార్డును సాధించాడు. ఆయనను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం అభినందించారు. జగదీశ్‌కు శాలువాను కప్పి, పుష్పగుచ్ఛం అందించి, మెమెంటో అందించారు. నాయకులు పెండెం రామానంద్, బత్తిని రాజేందర్, బానోత్ లక్ష్మణ్, వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయకుమార్, పాలాయి రవి, బిట్ల మనోహర్, కురుమిళ్ల సుదర్శనాచారి పాల్గొన్నారు.

'లింగంపల్లి'ని నూతన జీపీ చేయాలి

కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

పర్వతగిరి, అక్టోబర్ 7: మండల పరిధి ఏనుగల్లు గ్రామంలోని లింగంపల్లి ఏరియాను నూతన జీపీగా చేయాలని కోరుతూ జీపీ కార్యదర్శి యాకూబ్‌కు సోమవారం వినతిపత్రం అందించినట్లు కాలనీవాసులు అరిగెల రామకృష్ణ తెలిపారు. ఏనుగల్లు జీపీ జనాభా 3,100 ఉన్నారని, గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న లింగంపెల్లి ఏరియాలో జనాభా 530 మందికి పైగా ఉన్న నేపథ్యంలో అధికారులు స్పందించి ప్రత్యేక జీపీగా ఏర్పాటు చేయాలన్నారు. లింగంపల్లికి చెందిన పలువురు ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రతిని జీపీ కార్యదర్శికి అందించారు. కార్యక్రమంలో రవీందర్, భాస్కర్, సుధాకర్, కమలహాసన్, మహేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ఖానాపురం, అక్టోబర్ 7: రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన ఖానాపురం శివారులో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన నాసం వేణు నర్సంపేటలోని ఓ సెల్ షాపులో పనిచేస్తున్నాడు. రోజువలే బుధరావుపేట నుంచి బైక్‌పై నర్సంపేటకు వెళ్తుండగా ఖానాపురం శివారు పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వేణుకు కాలు పాదం తెగిపోయింది. స్థానికులు వెంటనే వరంగల్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి వివరాలు సేకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-326343

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గొర్రెపోతులు చోరీ

గీసుగొండ, అక్టోబర్7: మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన రాజు, నాగరాజు, యాకయ్య, అశోక్ గొర్రెపోతులను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. తమ ఇంటి ఆవరణలోని గొర్ల మందల్లో నుంచి 4 గొర్రెపోతులను అపహరించారని, సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

బతుకమ్మ పోటీలు

కరీమాబాద్, అక్టోబర్ 7: కాకతీయ సేవాసమితి అధ్యక్షుడు మండల నర్సింహులు ఆధ్వర్యంలో రంగశాయిపేటలో బతుకమ్మ పాటల పోటీలను సోమవారం నిర్వహించారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన మాట్లాడుతూ పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

మెడిసిన్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు

గీసుగొండ, అక్టోబర్ 7: మండలంలోని మచ్చాపురం గ్రామానికి చెందిన బోడకుంట్ల నవీన్ రాష్ట్రస్థాయిలో 3331 ర్యాంకు సాధించి వికారాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. మరో విద్యార్థిని నమిండల సుస్మాస్వరాజ్ రాష్ట్ర స్థాయిలో 7067వ ర్యాంక్ సాధించి నారాయణపేట్ ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించారు. వీరిద్దరిని ప్రముఖ న్యూరోసర్జన్ బోడకుంట్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్, గ్రామస్తులు అభినందించారు.

నవీన్

సుష్మాస్వరాజ్

కాశీబుగ్గ: గాంధీనగర్‌లో అమ్మవారి విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

కాశీబుగ్గ: పైడిపల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న లలితాకుమార్ యాదవ్ దంపతులు

నర్సంపేట రూరల్: ఇటుకాలపల్లిలో దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

- మండపాల వద్ద విశేష పూజలు చేసిన మహిళలు
- వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారు
- దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు
- అన్నదానం చేసిన నిర్వాహకులు



గిర్మాజీపేట: శారదాదేవి అలంకరణలో అమ్మవారు

కాశీబుగ్గ: వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లిలో జగన్మాత సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గామాతకు కుంకుమపూజ, అన్నదానం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు ఎల్లావుల లలితాయాదవ్, కుమార్ యాదవ్ దంపతులు పత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ ఈట్యాల హరికృష్ణ, వర్ధన్నపేట డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నరెళ్ల రాజు, జగన్మాత సేవసమితి సభ్యులు పాల్గొన్నారు. 18వ డివిజన్ గాంధీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దుర్గామాతకు పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈటెల ఉమేందర్, యూత్ సభ్యులు ఆకుల రవికాంత్, కమలికర్ శివ, ఆకుతోట ప్రదీప్, మర్రి చంద్, ఆకుల సతీశ్, గొట్టం పవన్ పాల్గొన్నారు.

'శారదాదేవి' అలంకరణలో కాశీవిశాలాక్షి అమ్మవారు

గిర్మాజీపేట: స్టేషన్‌రోడ్డులోని ఆకారపు గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాశీవిశాలాక్షి అమ్మవారు శారదాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరీశ్‌కుమార్-స్వాతి దంపతులు, సిబ్బంది వీరన్న, సాగర్, లక్ష్మి, భక్తులు నాగలక్ష్మి, సునీత, శార్వాణి, పావని, జానకీదేవి, శశిధర్, శశి పాల్గొన్నారు.

నర్సంపేటలో అన్నదానం

నర్సంపేట: నర్సంపేటలోని పదో వార్డు పరిధిలో దుర్గామాత మండపం వద్ద సోమవారం చండీ హోమం, అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మాప్రసాద్, శీలం సత్యనారాయణ, నాగిశెట్టి ప్రవీణ్, ప్రణీత, చౌడారపు సుమలత, మధు, ముస్కు మాధవి, రాజేందర్, ఎం యాదమ్మ, భిక్షపతి, టీ కల్యాణి, సతీశ్, బీ మాధవి, సుధాకర్ పాల్గొన్నారు.

లలితా త్రిపురసుందరి దేవిగా దుర్గామాత

నర్సంపేట రూరల్: మండలంలోని గ్రామాల్లో దుర్గామాత లలితా త్రిపురసుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ముగ్ధంపురం, ఇటుకాలపల్లి, ద్వారకపేట, సర్వాపురం, మాధన్నపేట, లక్నెపల్లి, ముత్తోజిపేట, భాంజీపేట, రాజుపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

నెక్కొండ రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

నెక్కొండ: నెక్కొండ రామలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గామాత లలితా త్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు బీవీఎన్ శాస్త్రీ ఆధ్వర్యంలో నిత్యపూజల్లో వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రావణ్‌శాస్త్రీ, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మా రెడ్డి సుధాకర్‌రెడ్డి, ధర్తకర్తల మండలి సభ్యులు, విగ్రహదాత దంపతులు పాల్గొన్నారు. అలాగే నెక్కొండ తండాలో చండికాదేవీ రూపంలో అలంకరించి పూజలు చేశారు.

గీసుగొండలో..

గీసుగొండ: మండల పరిధి గ్రామాల్లోని మండపాల వద్ద దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పూలు, పండ్లు తీరొక్క పూలతో పాటు రకరకాలుగా అలంకరించి పూజలు చేశారు. రాంపూరంలో మండల నాయకుడు రడం భరత్ శ్రావ్య దంపతులు అమ్మవారికి పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.



నెక్కొండ: దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

నర్సంపేట: అన్నదానం ప్రారంభిస్తున్న పెద్ది స్వప్న

రేపు డీఎస్సీ ఉద్యోగులకు సీఎం చేతులమీదుగా నియామక పత్రాలు

ఖిలావరంగల్, అక్టోబర్ 7: డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ ఉద్యోగులకు ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రం అందజేయనున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల పేర్లను నేటి (మంగళవారం) సాయంత్రం వరకు వరంగల్ విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సంబంధించిన వెబ్‌సైట్‌లో ఎంట్రీ చేస్తారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను డీఈవో కార్యాలయంలో అందజేస్తే వారు ఒక ఐడీ కార్డు ఇస్తారన్నారు.9న ఉదయం 7 గంటలకు వరంగల్ కలెక్టరేట్ నుంచి ఉచిత బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు, గర్భిణులు తమ వెంట కుటుంబ సభ్యుల్లో ఒకరిని తీసుకెళ్లేంకు అనుమతి ఉన్నదని, భోజన సదుపాలయాలు కూడా సమకూర్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నేడు డీఎస్సీ ఉద్యోగుల జాబితా విడుదల

గిర్మాజీపేట: డీఎస్సీ-2024లో ఎంపికైన ఉద్యోగుల తుదిజాబితాను మంగళవారం సాయంత్రంలోగా విడుదల చేయనున్నట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వెబ్‌సైట్ www.deowarangal.netలో ఫలితాలను చూసుకోవాలన్నారు.

ఎమ్మెల్యే నాగరాజుతో వాగ్వాదానికి దిగిన భిక్షపతి

అధికార పార్టీలో 'ప్రొటోకాల్' రగడ

ఎమ్మెల్యే నాగరాజుతో మున్సిపల్ చైర్‌పర్సన్ తండ్రి వాగ్వాదం

వర్ధన్నపేట, అక్టోబర్ 7: అధికార పార్టీలో ప్రొటోకాల్‌పై సోమవారం రగడ జరిగింది. వర్ధన్నపేట సమీపంలో పెట్రోల్ బంకు ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణకు ఆహ్వానం అందలేదు. దీంతో ఆమె తండ్రి భిక్షపతి ఎమ్మెల్యే నాగరాజుతో ఈ విషయంపై వాగ్వాదానికి దిగారు. అంతేకాక అరుణ కూడా కార్యక్రమానికి దూరంగానే ఉన్న విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కాగా, కార్యక్రమానికి దూరంగా ఉన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణను ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా పిలిచి కొబ్బరికాయ కొట్టించి, బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వరుస వివాదాలతో చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యే ప్రవర్తనపై మరోసారి వర్ధన్నపేటలో చర్చ జరిగింది. కాగా, అధికార పార్టీలో కూడా ముఖ్య నాయకులతో ఎమ్మెల్యేకు బెడిసికొడుతుందనే వాదన వినిపిస్తున్నది. రానున్న రోజుల్లో ఈ విబేధాలు ఏ స్థాయికి చేరుతాయోనని వర్ధన్నపేటలో చర్చించుకుంటున్నారు.

ఆకేరువాగు చెక్‌డ్యాంకు శాశ్వత మరమ్మతులు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట: ఆకేరువాగు చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట, అక్టోబర్ 7: ఏటా భారీ వర్షాలకు కోతకు గురవుతున్న వర్ధన్నపేట ఆకేరువాగు చెక్‌డ్యాంకు త్వరలోనే శాశ్వత మరమ్మతులు చేయిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఇల్లంద చెక్‌డ్యాం కోతకు గురై నీరంతా వృథాగా పోతుండడంతో స్థానిక రైతుల వినతుల మేరకు ఎమ్మెల్యే తాత్కాలిక మరమ్మతులు చేయించారు. పనులు పూర్తికావడంతో సోమవారం ఆయన చెక్‌డ్యాంను పరిశీలించి మాట్లాడారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరోసారి కోతకు గురికాకుండా శాశ్వత మరమ్మతులు జరిగేలా నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

జ్యోతీరావు పూలే విగ్రహావిష్కరణ

పర్వతగిరి: మండలంలోని చింతనెక్కొండలో హితకారిణి ఫౌండేషన్ అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు.

ఫ్లెక్సీలో ఫొటో లేదని వాగ్వాదం

విగ్రహావిష్కరణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీల్లో తన ఫొటో లేదని స్థానిక నాయకుడు, జిల్లా స్థాయి కాంగ్రెస్ నేతతో వాగ్వాదానికి దిగాడు. అతడిపై ఆగ్రహం వ్యక్తం చేయగా ఇరువార్గల మధ్య కొద్దిసేపు గందరగోళం నెలకొంది. సర్దుకుపోవాలని సీనియర్ నాయకులు బుజ్జగించడంతో వివాదం సద్దుమణిగినప్పటికీ వర్గపోరుతో ఎమ్మెల్యే సైతం చిన్నబుచ్చుకున్నట్లు తెలిసింది. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గటిక మల్లయ్య, తహసీల్దార్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం చింతనెక్కొండలో ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ విజేందర్ కుటుంబాన్ని పరామర్శించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

కరీమాబాద్: నగరంలోని నాయుడుపంపు జంక్షన్ నుంచి ఐనవోలు ఆర్చి వరకు ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ మహానగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేను కోరారు. సోమవారం మామునూరులోని పలు ప్రాంతాలను వారు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణపై అధికారులతో మాట్లాడారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 7: ప్రమాదవశాత్తు జారిపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నెక్కొండ మండలం లింగగిరి గ్రామానికి చెందిన కాయిత సతీశ్ (48) ఈ నెల 5న ప్రమాదవశాత్తు తన ఇంటి వద్ద జారి పడ్డాడు. అతడికి తీవ్ర గాయాలవగా, కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

గీసుగొండ, అక్టోబర్ 8: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కిటెక్స్ వస్త్రపరిశ్రమలో నిర్మాణ రంగంలో పని చేస్తున్న వ్యక్తి అదృశ్యమైనట్లు కేసు నమోదైందని ఎస్సై కుమార్ సోమవారం తెలిపారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన కార్మికుడు దిలీప్ పరశురాం గత నెల 28 మధ్యాహ్నం టీ తాగేందుకు పార్కు నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడిని పని కోసం తీసుకొచ్చిన ప్రదీప్ ఠాకూర్ ఎంత వెతికినా దిలీప్ పరశురాం ఆచూకీ లభించలేదు. దీంతో ప్రదీప్ ఠాకూర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కుమార్ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు, సీఐటీయూ నాయకులు

కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా

పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్

ఖిలావరంగల్, అక్టోబర్ 7: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 జీపీల్లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డు, హరితహారం, పల్లెప్రకృతి వనాలు, వైకుంఠధామాలు తదితర పనుల్లో పని చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా సేవలందిస్తున్న కార్మికులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు పంచాయతీ కార్మికులు పండుగపూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, రాజేందర్, ఉ స్మాన్, రమేశ్, సాయిలు, ఉపేంద్ర, యాకమ్మ, రాజు పాల్గొన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలించాలని కోరుతూ ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద రవి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. జక్కా అశోక్, ఎర్ర రాజు, కుడుము రంజిత్, జెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి

కలెక్టర్ సత్యశారదకు ఆహ్వాన పత్రం అందిస్తున్న కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు

కాశీబుగ్గ, అక్టోబర్ 7: గ్రేటర్ వరంగల్‌లోని కాశీబుగ్గ పద్మానగర్ చిన్నవడ్డేపల్లి చేరువు సమీపంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, రావణవధ ఉత్సవాలకు కలెక్టర్ డాక్టర్ సత్యశారదను దసర ఉత్సవ సమితి ప్రతినిధులు ఆహ్వానించారు. సోమవారం ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి తిలకించే ఈ ఉత్సవాలకు మౌలిక సదుపాయాలు, తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తొందరగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, గుల్లపెల్లి రాజుకుమార్, గొరంటల మనోహర్, సిద్దోజు శ్రీనివాస్, సిలువేరు థామస్, సభ్యులు ఉన్నారు. అలాగే కొత్తవాడ దసర ఉత్సవ సమితి నాయకులు కార్పొరేటర్ బస్వరాజ్ కుమారస్వామి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌ను కలిసి ఆహ్వానించారు. మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

గ్రేటర్ వరంగల్‌లోని 19వ డివిజన్ కాశీబుగ్గ కోటిలింగాల దేవాలయం రోడ్డులో గల దుస్సకుంటలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు మున్సిపల్ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మ విగ్రహం ఏర్పాటుకు సిద్ధం చేశారు. కుంటలో ప్రమాదం జరగకుండా రోడ్డును పెంచి సిమెంట్ బెడ్‌పోసి నిర్మాణ పనులు చేస్తున్నారు. 20వ డివిజన్ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలోని పద్మానగర్ వద్ద సద్దుల బతుకమ్మ, రావణవధ కార్యక్రమానికి కార్పొరేషన్ సిబ్బంది స్థలాన్ని చదును చేశారు.

మార్కెట్ పరిధిలోనే వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించాలి



మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కాశీబుగ్గ, అక్టోబర్ 7: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో వివిధ కార్మిక వర్గాలు సుమారు 5వేల మంది ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ పరిధిలోనే వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరారు. సోమవారం వివిధ కార్మిక వర్గాలు కార్యదర్శి నిర్మలకు వినతిపత్రం అందజేశారు. అలాగే రైతులు, అడ్డి, కరీదు వ్యాపారులతో పాటు దడవాయి, హమాలీ, గుమస్తా, ట్రాన్స్‌పోర్టు, కేటాయింపునకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మార్కెట్ బైలా ప్రకారం క్రయవిక్రయాలు జరపాలని, మార్కెట్ పరిధిలో ఇందిరా క్రాంతి పథకం, ఐకేపీ సెంటర్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువు

- మహిళా మత్స్య సొసైటీ కృషి అభినందనీయం
- ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

గీసుగొండ, అక్టోబర్ 7: చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, పురుగు మందులు, పౌష్టికాహార పౌడర్ వంటి వాటిని వాణిజ్య పరంగా తయారు చేసే పక్రియలో గొర్రెకుంట మహిళా మత్స్య సహకార సంఘం సాధించిన ఫలితాలు ప్రశంసనీయమని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో పక్రతి పర్యావరణ సంస్థ అధ్